మానవ జాతి.. ఆవిర్భావం.. విస్తరణ క్రమం

ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో నివసించే మానవ సమాజాలను వివిధ జాతులు, తెగల కింద విభజించవచ్చు. ఇందుకోసం కొన్ని రకాల ప్రమాణాలను పాటిస్తారు. చర్మం రంగు, ఆహార్యం, కేశాల రంగు, నాసికా సూచిక, ముఖ సూచిక, మొదలైన అంశాల ఆధారంగా వివిధ రకాల మానవ జాతులను గుర్తించవచ్చు. వాటిలో నీగ్రాయిడ్/నీగ్రిటో, ప్రోటో ఆస్ట్రలాయిడ్, మధ్యధరా, కాకసాయిడ్, మంగోలాయిడ్‌లు ప్రధాన మానవ జాతులు. జాతిని నిర్ధారించడానికి కూడా ఒక పద్ధతి ఉంటుంది. మానవ శరీర నిర్మాణానికి సంబంధించిన భౌతిక అంశాల్ని ఆధారం చేసుకుని జాతిని నిర్ధారిస్తారు. అందువల్ల జాతి మానవ సమాజాల మేధస్సును సూచించదు. అదేవిధంగా జాతిని ఆధారం చేసుకుని.. ఒక మానవ జాతికి చెందిన వ్యక్తులు ఇతర మానవ జాతికి చెందిన వ్యక్తుల కంటే ఎక్కువ తెలివిగల వారు లేదా సమర్థులని ఒక నిర్ధిష్ట అభిప్రాయానికి రావడం కష్టం.

కాకసాయిడ్ జాతి

కాకసాయిడ్ జాతికి చెందిన ప్రజలు తెలుపు/గులాబీ రంగు దేహాన్ని కలిగి ఉంటారు. ఈ తెగను కేశాల రంగు, ఆహార్యం ఆధారంగా తిరిగి నార్డిక్, ఆల్పినాయిడ్, ఆర్మినాయిడ్ వంటి ఉపజాతులుగా విభజించవచ్చు. నార్డిక్ జాతికి చెందిన వ్యక్తుల కనుగుడ్లు నీలిరంగులో ఉంటాయి. వీరికి భిన్నంగా ఆల్పినాయిడ్ జాతికి చెందిన వ్యక్తుల కనుగుడ్లు పచ్చరంగులో ఉంటే, ఆర్మినాయిడ్ జాతి వ్యక్తుల కనుగుడ్లు మాత్రం నలుపు వర్ణాన్ని కలిగి ఉంటాయి. కాకసాయిడ్ జాతి ప్రజల్లో కొంత మంది కేశాలు నల్ల రంగులో ఉంటాయి. కొంత మందిలో మాత్రం గోధుమ, తెలుపు రంగున్న జుట్టు కూడా కన్పించస్తుంది. యూరప్ ఖండంలోని ప్రజలు కాకసాయిడ్ జాతికి చెందిన వారు.

మంగోలాయిడ్ జాతి

మంగోలాయిడ్ జాతి చైనా ప్రధాన భూభాగంలో ఆవిర్భవించింది. క్రమంగా ఆసియాలోని దక్షిణ, ఆగ్నేయ, తూర్పు ప్రాంతాల్లోకి విస్తరించింది. సాధారణంగా ఈ జాతి ప్రజలు గోధుమ/పసుపు వర్ణాన్ని కలిగి ఉంటారు. శరీర నిర్మాణ విషయానికొస్తే.. పొడవుగా బలిష్టమైన దేహదారుఢ్యం కలిగిన వారేకాకుండా పొట్టిగా, కురచగా ఉండే వ్యక్తులు కూడా వీరిలో కన్పిస్తారు. కంటి పై రెప్పపై ఉండే 'మడత' (ఎపికాంతిక్ మడత) ఈ జాతి వ్యక్తుల ప్రధాన లక్షణం. ఈ కనురెప్ప మడత వల్ల వీరి నేత్రాలు చిన్నవిగా కన్పిస్తాయి. చైనా, మంగోలియా, హాంకాంగ్, ఆగ్నేయాసియా, జపాన్, కొరియాలలోని ప్రజలు మంగోలాయిడ్ జాతికి చెందిన వారు.

మధ్యధరా జాతి

ఈ జాతి మధ్య ఆసియా, ట్రాన్స్ కాకసియన్ ప్రాంతంలో ఆవిర్భవించింది. ప్రస్తుతం ఈ జాతి ప్రజలు ప్రధానంగా మధ్య ఆసియా, నైరుతి ఆసియా ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్నారు. వీరు గోధుమ వర్ణాన్ని, ఓ మోస్తరు దేహదారుఢ్యాన్ని కలిగి ఉంటారు. కేశాలు నల్లగా ఉంటాయి. ఉత్తర ఆఫ్రికాలోని లిబియా, ఈజిప్ట్, మొరాకో, అల్జీరియాల ప్రజల్లో అధిక భాగం ఈ జాతికి చెందిన వారే.

ప్రాచీన పాంజియా ఖండంలో దక్షిణ భాగంలో ఉన్న గోండ్వానాకు చెందిన ఆస్ట్రేలేషియాలో ఉద్భవించిన జాతి ప్రోటో ఆస్ట్రలాయిడ్. ఈ జాతి ప్రజలు ప్రధానంగా ద్వీపకల్ప భారతదేశం, ఫసిఫిక్ దీవుల్లో విస్తరించి ఉన్నారు. వీరు నలుపు రంగు ఛాయతో ఓ మోస్తరు దేహదారుఢ్యాన్ని కలిగి ఉంటారు.

నీగ్రాయిడ్ జాతి

మొట్టమొదట ఆవిర్భవించిన మానవ జాతి నీగ్రాయిడ్. ఆఫ్రికా ఖండంలో ప్రారంభమై క్రమంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు విస్తరించింది. ఇప్పటికీ ఆఫ్రికా ఖండంలోని అధిక శాతం జనాభా నీగ్రాయిడ్ జాతికి చెందిన వారే. నలుపు రంగు ఛాయతో, ఉంగరాలు తిరిగిన నల్లటి కేశాలను కలిగి ఉండటం వీరి ప్రత్యేకత. బల్లపరుపుగా ఉండే పెద్ద ముక్కు ఈ జాతి ప్రజల ముఖ్య లక్షణం. శరీర నిర్మాణం కూడా భిన్నంగా ఉంటుంది. చాలా పొట్టిగా ఉండే వారితోపాటు పొడవుగా దృఢంగా ఉండే వ్యక్తులు కూడా నీగ్రాయిడ్ జాతిలో కన్పిస్తారు.

భారత్‌లో జాతులు-లక్షణాలు

భారతదేశంలో నివసించే మానవ జాతుల్లో వైవిధ్యం గోచరిస్తుంది. వివిధ చారిత్రక కాలాల్లో ప్రపంచంలోని పలు ప్రాంతాల నుంచి వివిధ మానవ జాతులకు చెందిన ప్రజలు మన దేశానికి వలస వచ్చారు. దాంతో ప్రపంచంలోని అన్ని మానవ జాతుల లక్షణాలు భారతీయ సమాజంలో కన్పిస్తాయి. అయితే వివిధ తెగల మధ్య జన్యుపదార్థం కొన్ని వందల సంవత్సరాలుగా మార్పు చెందటంతో వివిధ జాతుల లక్షణాలు కలగలిసి ఇక్కడ దర్శనమిస్తాయి. ఈ కారణం వల్లే భారత దేశంలో ఒకే మానవ జాతికి చెందిన వారుగా ఏప్రాంతం ప్రజలను పరిగణించలేం.

- వాయవ్య భారతదేశంలోని పంజాబ్, హర్యానా, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్ రాష్ట్రాల్లో నివసించే ప్రజల్లో కాకసాయిడ్ జాతిలక్షణాలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి.
- గంగా, బ్రహ్మపుత్ర మైదానం, పశ్చిమ భారతదేశ సమాజంలో మధ్యధరా జాతి లక్షణాలు కనిపిస్తాయి.
- కాకసాయిడ్ జాతికి చెందిన పశ్చిమ బ్రాచిసెఫాలిక్ ఉపజాతి లక్షణాలు కలిగిన ప్రజలు వాయవ్య భారత దేశం నుంచి గుజరాత్, మహారాష్ట్ర, కొంకణ్ తీరం ద్వారా కేరళలోని మలబార్‌తీరం వరకు విస్తరించారు.

- ద్వీపకల్ప భారతదేశంలోని అంతర్భాగంలో ఉన్న కొండలు, దట్టమైన అరణ్యాల్లో నివసిస్తున్న ప్రజల్లో ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతి లక్షణాలను గమనించవచ్చు.
- నదీలోయలు, మైదాన ప్రాంత సమాజాలలో ప్రోటో ఆస్ట్రలాయిడ్, మధ్యధరా జాతి లక్షణాలు మిశ్రమంగా కన్పిస్తాయి.
- ఈశాన్య భారతదేశం, పశ్చిమ హిమాలయాలకు చెందిన ఉత్తరాంచల్, లడఖ్(జమ్ముకాశ్మీర్)లలో నివసిస్తున్న ప్రజలను మంగోలాయిడ్ మానవ జాతి ప్రతినిధులుగా భావించవచ్చు.
- ఉత్తరాంచల్, లడఖ్, టిబెటో-మంగోలాయిడ్ ఉపజాతికి చెందినవారు. వీరు చతురస్రాకారపు ముఖంతో, వెడల్పయిన తలను కలిగి ఉంటారు.
- మయన్మార్ సరిహద్దుల్లోని నాగాలాండ్, మిజోరంలలోని ప్రజలు పొడవాటి ముఖం, తల కలిగిన పేలియో మంగోలాయిడ్ తరగతికి చెందినవారు.

నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలోని పార్శీ సమాజం ఏ మానవ జాతి లక్షణాలను ప్రతిబింబిస్తుంది?
   ఎ) మధ్యధరా బి) ప్రోటోఆస్ట్రలాయిడ్
   సి) మంగోలాయిడ్ డి) కాకసాయిడ్
2. భారతదేశంలో నీగ్రాయిడ్ జాతి లక్షణాలు ఏ ప్రాంతం ప్రజల్లో కనిపిస్తాయి?
   ఎ) ఛోటానాగపూర్ బి) అండమాన్ నికోబార్
   సి) బస్తర్ పీఠభూమి డి) మలబార్‌ప్రాంతం
3. ఎపికాంతిక్ కనురెప్పల మడత ఏ మానవ జాతిలో కన్పిస్తుంది?
   ఎ) కాకసాయిడ్ బి) మంగోలాయిడ్
   సి) నీగ్రాయిడ్ డి) మధ్యధరా
4. సింధులోయ నాగరికతను ఏ మానవ జాతికి చెందిన ప్రజలు స్థాపించారని శాస్త్రజ్ఞులు విశ్వసిస్తున్నారు?
   ఎ) ప్రోటో ఆస్ట్రలాయిడ్ బి) మధ్యధరా
   సి) నార్డిక్ డి) నీగ్రిటో
5. భారతదేశంలో ఏ ఆదిమ తెగకు చెందిన ప్రజల్లో నీగ్రిటో జాతి లక్షణాలను గమనించవచ్చు?
   ఎ) గోండులు బి) నాగా
   సి) సెంటినెలెస్ డి) ముండాలు
6. బల్లపరుపుగా ఉండే ముక్కు ఏ మానవ జాతికి చెందిన వారిలో కనిపిస్తుంది?
   ఎ) ప్రోటో ఆస్ట్రలాయిడ్ బి) మధ్యధరా
   సి) కాకసాయిడ్ డి) నీగ్రిటో
7. బ్రిటిష్ దీవుల ప్రజలు ప్రధానంగా ఏ జాతికి చెందిన వారు?
   ఎ) నార్డిక్ బి) ఆర్మేనాయిడ్
   సి) ఆల్పినాయిడ్ డి) మధ్యధరా
8. వైదిక మతాన్ని స్థాపించిన ప్రజలు ప్రపంచంలోని ఏ ప్రాంతం నుంచి భారతదేశా నికి వలస వచ్చారు?
   ఎ) స్కాండినేవియా బి) పర్షియా
   సి) కాకసస్ పర్వతాలు డి) నల్లసముద్ర తీరం
9. భారతదేశంలో బ్రాచీసెఫాలిక్ ఉపజాతికి చెందిన ప్రజలు ఏ ప్రాంతాల్లో కన్పిస్తారు?
   1) గుజరాత్ 2) మహారాష్ట్ర 3) మధ్యప్రదేశ్
   ఎ) 1, 2 బి) 2,3
   సి) 3,1 డి) పైవన్నీ
10. మెస్తిజో మిశ్రమ మానవజాతి ఏ ప్రధాన మానవ జాతుల కలయికతో ఏర్పడింది?
    ఎ) కాకసాయిడ్- నీగ్రాయిడ్
    బి) కాకసాయిడ్-స్థానిక రెడ్ ఇండియన్స్
    సి) నీగ్రాయిడ్-స్థానిక రెడ్ ఇండియన్స్
    డి) కాకసాయిడ్ -మంగోలాయిడ్
11. జాంబో, ములాటో మిశ్రమ జాతి లక్షణాల ప్రజలు ప్రధానంగా ప్రపంచంలోని ఏ ప్రాంతంలో విస్తరించి ఉన్నారు?
    ఎ) అమెరికా ఖండాలు బి) ఆస్ట్రేలియా
    సి) రష్యా డి) ఆఫ్రికా
12. ప్రపంచంలో భారతీయ సంతతికి చెందిన ప్రజలు ఏ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో నివసిస్తున్నారు?
    1) ఫిజి 2) కరేబియన్ దీవులు 3) సింగపూర్
    ఎ) 3 మాత్రమే బి) 1, 3
    సి) 2, 3 డి) పైవన్నీ
13. మధ్య ఆసియా స్టెప్పీ గడ్డిమైదానాల్లో నివసిస్తున్న ఆదిమ తెగ ఏది?
    ఎ) మసాయి బి) ఆబ్‌ఒరిజన్‌లు
    సి) కిర్గిజ్‌లు డి) బెరోయిన్లు
14. ఏ ఆదిమ తెగ ప్రజలు ఒంటెలపై సంచార జీవనాన్ని కొనసాగిస్తున్నారు?
    ఎ) బుష్‌మన్లు బి) బొడోయిన్లు
    సి) పిగ్మీలు డి) తారెగ్‌లు
15. ఉష్ణమండల ఎడారులకు చెందని ఆదిమతెగ?
    ఎ) బుష్‌మన్లు బి) బోడోయిన్లు
    సి) మసాయిలు డి) బిందుబిలు
16. జతపరచండి

a) తోడ	1) ఒడిషా
b) కోండులు	2) తమిళనాడు
c) హో	3) జార్ఖండ్
d) బారాక్‌వాలా	4) జమ్ము కాశ్మీర్

	a	b	c	d
ఎ)	2	1	4	3
బి)	2	1	3	4
సి)	1	2	3	4

డి) 2 1 4 3

17.కర్ణాటకకు చెందిన సహ్యాద్రి కొండలను కప్పిఉంచే దట్టమైన షోలా అరణ్యాలలో నివసిస్తున్న ఆదిమ తెగ ఏది?

ఎ) హక్కిపిక్కి బి) గవదలు

సి) లంబాడాలు డి) నాయక్

18.ప్రపంచంలో నైపుణ్యవంతమైన వేటగాళ్లుగా ఏ ఆదిమ తెగకు చెందిన ప్రజలను అభివర్ణిస్తారు?

ఎ) కికుయులు బి) హటెన్‌టాట్లు

సి) బుష్‌మన్‌లు డి) డింకాలు

19.శ్రీలంకకు చెందిన ప్రధాన ఆదిమ తెగ?

ఎ) ప్రాచీన తమిళులు బి) వెడ్డాలు

సి) సెమాంగ్‌లు డి) ఐటాలు

20.కద్దర్‌లు, పులియన్లు ప్రధానంగా భారతదేశంలోని ఏప్రాంతంలో ఉన్నారు?

ఎ) నల్లమలై కొండలు బి) మైకాలకొండలు

సి) కేరళ కొండలు డి) ఛోటానాగపూర్ పీఠభూమి

సమాధానాలు

1	డి	2	బి	3	బి	4	ఎ
5	సి	6	డి	7	ఎ	8	సి
9	ఎ	10	బి	11	ఎ	12	డి
13	సి	14	డి	15	సి	16	బి
17	బి	18	సి	19	బి	20	సి